సమాజానికి దిక్సూచి గురువులు


గుంతకల్లులో ప్రశంసా పత్రం అందుకుంటున్న ఉపాధ్యాయురాలు


పుట్లూరు మండలం కడవకల్లులో గురువులతో కలసి మొక్క నాటుతున్న విద్యార్థులు


పెద్దవడుగూరు మండలం లక్ష్మంపల్లి జెడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

- డీఆర్ఎం విజయ్‌కుమార్
- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లోని విద్యాలయాల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుడి పాత్ర ఎంతో గొప్పదన్నారు. ఉపాధ్యాయుడి స్థాయి నుంచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణ ఆదర్శప్రాయుడన్నారు. విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకొని భావి భారత పౌరులుగా ఎదగాలన్నారు.

గుంతకల్లు: సమాజానికి దిశ, దశ చూపే దిక్సూచి గురువులను డీఆర్ఎం విజయ్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక రైల్వే హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఆర్ఎంతోపాటు ఏడీఆర్ఎం సుధాకర్, సీనియర్ డీపీఓ జయశంకర్‌చౌహాన్ హాజరయ్యారు. తొలిత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ముఖ్య అతిథులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.మధుసూదన్‌రావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్: స్థానిక ఎమ్మార్సీలో ఉత్తమ విద్యాబోధనతో అందరికీ ఆదర్శంగా నిలిచిన ఐదు గురు ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సత్కరించారు. ఎంఈఓలు మస్తాన్‌రావు, సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుంతకల్లుటౌన్: స్థానిక ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ (స్వయంప్రతిపత్తి) కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య, ఎన్ఎస్ఎస్ అధికారులు, వలంటీర్లు, వైస్ ప్రిన్సిపాల్ ఓబులేసు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ నారాయణ, అకడమిక్ కోఆర్డినేటర్ రవిశంకర్ శర్మ, ఐక్యూఏసీ కోర్డినేటర్ జమీలాబీబీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుత్తి రూరల్: మండలంలోని అబ్బేదొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం సుంకన్న, ఉపాధ్యాయుడు శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

తాడిపత్రి అర్బన్: స్థానిక రమణ మహర్షి ఆశ్రమంలో గురువారం పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సం ఘనంగా నిర్వహించారు. పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యప్రసాద్‌రెడ్డి, ఆశ్రమ నిర్వాహకుడు వి.వి.బ్రహ్మం, విశ్రాంత ఉపాధ్యాయులు, పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

తాడిపత్రి రూరల్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం గురు పూజోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, వ్యాయమ అధ్యాపకురాలు జయలక్ష్మి, విద్యార్థులులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసినప్పుడే గుర్తింపు లభిస్తుందని పెద్దవడుగూరు, లక్ష్మంపల్లి , చిత్రచేడు జెడ్పీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌బాబు, హరినాథ్, మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

పుట్లూరు: మండలంలోని కడవకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు మొక్కలు నాటారు. అలాగే పుట్లూరు విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఆటల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

యల్లనూరు: మండలంలోని పాతపేట పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులు రామచంద్ర(నీర్జాంపల్లి), హేమసుందర్‌రెడ్డి(నీర్జాంపల్లి), బాల చంద్రారెడ్డి (కల్లూరు), వెంకటలక్షుమ్మ (యల్లనూరు కోట), ఉమామహేశ్వరి (నీర్జాంపల్లి), మాధవి(గడ్డంవారిపల్లి), వరిజ (కోడిమూర్తి) వీరారెడ్డి (రిటైర్డ్ టీచర్)ను ఎంఈఓలు చంద్రశేఖర్‌రెడ్డి, పరమేశ్వరరెడ్డి, తహసీల్దార్ నాగరాజు సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు గిరిధర్‌రెడ్డి, జగదీశ్వరరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, ఓబయ్య, పెద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాడికి: మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో ఉన్న సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు శ్రీనివాస యాదవ్, మండల అధ్యక్షుడు జయవర ప్రసాద రావు, కార్యదర్శి నబీరసూల్, సభ్యులు పాల్గొన్నారు.

గుత్తి: పట్టణంలోని కోట ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం గురువులను విద్యార్థులు సన్మానించారు.ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే పట్టణంలోని ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో గురుపూజోత్సవం సందర్భంగా పెన్షనర్లను సత్కరించారు. కార్యక్రమంలో పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు అబూ బకర్, సభ్యులు కుళ్లాయి బాబు, రామోహ్మన్, శ్యామ్యూల్, వెంకటేష్, ఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

శింగనమల: మండలంలోని సోదనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు ముబీన, సోదనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంగ్లిష్ ఉపాధ్యాయులు వివేకానంద ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడంతో గురువారం ఎంఈఓలు నరసింహరాజు, శివప్రసాద్, తోటి ఉపాధ్యాయులు సన్మానించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు

అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాలలో గురువారం నిర్వహించిన గురుపూజోత్సవంలో కలెక్టర్ వినోద్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, డీఈఓ వరలక్ష్మి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ చేతుల మీదుగా పలువురు ఉపాధ్యాయులు ఉత్తమ అవార్డులు అందుకున్నారు.


ఓబుళపతి, ఎంఈఓ-2, పెద్దపప్పూరు


నగేష్ , హెచ్ఎం, బాలికల హైస్కూల్ నార్పల


మధుసూదన్‌రావు, ప్రిన్సిపాల్ రైల్వే హైస్కూల్ గుంతకల్లు


పురస్కారం అందుకుంటున్న పెద్ద వడుగూరు ఎంఈఓ-2 గురుప్రసాద్


వివేకానంద, సోదనపల్లి, శింగనమల


కిష్టప్ప, గూగూడు, నార్పల


ప్రిస్కిళ్ల, పామిడి

వినాయక చవితికి అనుమతి తప్పనిసరి



యాడికిలో మాట్లాడుతున్న సీఐ ఈరన్న , కసాపురంలో మాట్లాడుతున్న రూరల్ సీఐ మహేశ్వరరెడ్డి

బుక్కరాయసముద్రం/యాడికి/గార్లదిన్నె/గుంతకల్లు రూరల్/: వినాయక చవితి సందర్భంగా గణపతి విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి అని బుక్కరాయసముద్రం సీఐ కరుణాకర్ సూచించారు. గురువారం బీకేఎస్ పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో వినాయక మండపాలు ఏర్పాటు చేయాలనుకునే వారు ముందుగా కమిటీగా ఏర్పడి పోలీస్ స్టేషన్‌లో అనుమతి తీసుకోవాలన్నారు. మట్టితో చేసిన వినాయక విగ్రహాలనే వాడాలన్నారు. మండపాల వద్ద డీజేలు సౌండ్ సిస్టంకు అనుమతి లేదన్నారు. ప్రశాంతంగా పండుగను జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

♦ యాడికి పోలీస్‌స్టేషన్‌లో మండపాల కమిటీ నిర్వాహకులతో సీఐ ఈరన్న సమావేశమై పలు సూచలను చేశారు.

♦ గార్లదిన్నె పోలీస్ స్టేషన్‌లో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు శింగనమల సర్కిల్ సీఐ కౌలుట్లయ్య అవగాహన కల్పించారు.

♦ గుంతకల్లు మండలంలోని కసాపురం పోలీస్ స్టేషన్ ఆవరణలో వివిధ గ్రామాలకు చెందిన యువకులతో రూరల్ సీఐ మహేశ్వరరెడ్డి సమావేశం నిర్వహించారు. ఉత్సవం పూర్తయ్యేంత వరకూ అక్కడా ఎటువంటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఉత్సవాలను విజయవంతం చేద్దాం

గుంతకల్లు: వినాయక చవితి ఉత్సవాలను విజయవంతం చేద్దామని పట్టణ అవోపా నాయకులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జరిగే గిన్నిస్ బుక్ అఫ్ రికార్డు వెండి వినాయకుడి పూజ కార్యక్రమాలతో వినాయక ఉత్సవాలకు అంకుర్పాణ చేస్తున్నట్లు వారు తెలిపారు. గురువారం స్థానిక శ్రీ కన్యకపరమేశ్వరి దేవి ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అవోపా పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇనుగూరు శంకరనారాయణ గుప్తా, పువ్వాడి శ్రీనివాసులు, శాశ్వత సలహాదారుడు మిట్ట యన్.లోకేంద్రనాథ్, కోశాధికారి ఎస్ఎంకే లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు మంచికంటి బాస్కర రంగయ్య, పసుపుల హరిహరనాథ్, సహాయ కార్యదర్శి నామా సుధాకర్ గుప్త, వేదపండితుడు కేసరి శర్మలు మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం వెండి వినాయకుడి విగ్రహం పువ్వాడి చంద్రశేఖర్ ఇంటి నుంచి ఊరేగింపుగా కన్యకపరమేశ్వర ఆలయంలో కొలువుదీర్చి ఉత్సవాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వినాయక ఉత్సవాల బ్రోచర్‌లను విడుదల చేశారు.


గుంతకల్లు: వినాయక చవితి ఉత్సవాల బ్రోచర్లు విడుదల చేస్తున్న అవోపా నాయకులు

వైభవంగా శ్రీకృష్ణుడి ఊరేగింపు



గుత్తి: శ్రీకృష్ణుడి ప్రతిమను పల్లకీ ఊరేగిస్తున్న దృశ్యం , పామిడి: శ్రీకృష్ణుడి ప్రతిమ ఊరేగింపు దృశ్యం

గుత్తి: పట్టణంలలో గురువారం త్రైత సిద్ధాంత కర్తలు, ప్రబోధ సేవా సమితి సభ్యులు, ఇందూ జ్ఞాన సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడి ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. కోట రోడ్డులో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ మందిరంలో 11 రోజులుగా శ్రీకృష్ణుని విగ్రహానికి, ప్రతిమలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర్ల దివ్య ఆశీస్సులతో శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తాత్కాలిక శ్రీకృష్ణుని మందిరం వద్ద నుంచి ఊరేగించారు. కార్యక్రమంలో సుమారు వెయ్యి మంది దాకా త్రైత సిద్ధాంత భక్తులు, మరో 55 కమిటీల సభ్యులు, భక్తులు, అధికారులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పామిడి: పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణంలో త్రైత సిద్ధాంతం, ప్రబోధ, ఇందూ సేవాసమితి సారథ్యంలో 11 రోజులుగా నిర్వహిస్తున్న కృష్ణాష్టమి వేడుకలు గురువారం ముగిశాయి. చివరిరోజు శ్రీకృష్ణుడి ప్రతిమను పల్లకీలో ఊరేగించారు. దారి పొడవునా భక్తులు స్వామిని దర్శించుకొని తరించారు. చిన్నారుల శ్రీకృష్ణ వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఇందూ సేవా సమితి పామిడి శాఖ కమిటీ సభ్యులు సూర్యనారాయణ, చంద్రశేఖర్‌శ్రేష్ఠి, శివారెడ్డి, నారపరెడ్డి, వెంకటేశు, భక్తాదులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల నిరసన

గుత్తి/గార్లదిన్నె: జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సత్యసాయి కార్మికులు సీఐటీయూ నాయకులతో కలసి గురువారం గుత్తిలో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అలాగే సత్యసాయి సంప్ వద్ద సమ్మె చేపట్టారు. కార్మికులు చేపట్టిన సమ్మె 15వ రోజుకు చేరుకుంది. కార్మికులు రామాంజనేయులు, శ్రీనివాసులు, చంద్ర , సీఐటీయూ, సీపీఎం నాయకులు నిర్మల, రామకృష్ణ, రేణుక, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గార్లదిన్నె మండలం కల్లూరులో సత్యసాయి కార్మికులు పుట్టపర్తి సాయిబాబా చిత్రపటానికి వినతి పత్రం అందజేస్తూ నిరసన తెలిపారు.

కార్మికుల సమ్మెకు సీపీఎం మద్దతు

గుంతకల్లుటౌన్: శ్రీరామిరెడ్డి, సత్యసాయి తాగునీటి పథకం ద్వారా గ్రామాలకు నీటి సరఫరా చేసే విభాగాల్లో గత 20 ఏళ్లుగా కాంట్రాక్ట్ పద్దతిన పనిచేస్తున్న కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు సీపీఎం సంపూర్ణ మద్దతిస్తున్నట్లు ఆ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసులు తదితరులు తెలిపారు.

ఉద్యోగ, ఉపాధికి నైపుణ్యత శిక్షణ అవసరం

గుంతకల్లు: ఉద్యోగ, ఉపాధికి నైపుణ్యత శిక్షణ అవసరమని ఎస్ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ సూచించారు. గురువారం కళాశాలలో బెంగళూరుకు చెందిన ఉన్నతి ఫౌండేషన్, ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఏపీఎస్ఎస్‌బీసీ సంయుక్త ఆధ్వర్యంలో డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు నెల రోజుల పాటు కేరీర్ గ్రోత్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోజూ 3 గంటలపాటు 30 రోజులు ఉన్నత ఫౌండేషన్ శిక్షకుడు షేక్ కుబ్రా ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారన్నారు. విద్యార్థులు ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. కళాశాల కోర్డినేటర్ బాలగంగాధర్ తిలక్, అధ్యాపకుడు సత్యబాబు, పర్యవేక్షకుడు రఘు పాల్గొన్నారు. అంతకుముందు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సంక్షిప్త వార్తలు

మహిళా కళాశాలను ప్రారంభించాలి

గుంతకల్లు: ఉర్దూ మహిళా జూనియర్ కళాశాలను వెంటనే ప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రోహిత్, శివమణి మాట్లాడుతూ కోట్లాది రూపాయలుతో నిర్మించిన ఉర్దూ మహిళా జూనియర్ కళాశాల ఏళ్లు గడిచిన ప్రారంభానికి నోచుకోలేదన్నారు. దీంతో అసాంఘిక కార్యకపాలకు అడ్డాగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే కళాశాల ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజేష్, పృథ్వీ, చరణ్, షణ్ముఖ, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే మెరుగైన ఆరోగ్యం

గుంతకల్లుటౌన్: పౌష్టికాహారంతోనే మెరుగైన ఆరోగ్యం సాధ్యమని ప్రభుత్వాస్పత్రి వైద్యుడు డాక్టర్ జయవర్ధన్ రెడ్డి సూచించారు. గురువారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రోగులకు న్యూట్రీషన్ పౌడర్ డబ్బాలను అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సి.జగన్మోహన్, కార్యదర్శి తోయజాక్ష, చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ వి.ప్రభాకర్, సభ్యుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు విరాళాల సేకరణ

యాడికి: పెద్దపప్పూరు మండలంలోని చిన్నపప్పూరు సాయిరాం పాఠశాల విద్యార్థులు గురువారం విజయవాడ వరద బాధితుల సహాయార్థం హుండీలను చేతబట్టి విరాళాలు సేకరించారు. దాదాపు రూ.30వేలకు పైగా విరాళాల రూపంలో నగదు వచ్చిందని, ఆ మొత్తాన్ని జిల్లా అధికారుల ద్వారా వరద బాధితులకు అందజేస్తామని కరస్పాండెంట్ మదన్ మోహన్‌రెడ్డి తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

శింగనమల: మండలంలోని కల్లుమడి సమీపంలో పెన్నానది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను గురువారం సాయంత్రం సీఐ కౌలుట్లయ్య పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మండలంలో ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఎస్సీ కాలనీల్లో వసతులు కల్పించాలి

శింగనమల: నియోజకవర్గంలోని ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు కల్పనకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ చర్యలు తీసుకోవాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామతీర్థ కోరారు. గురువారం రామాలయంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే స్పందించి ఎస్సీల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. ఎస్సీల విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంహెచ్‌పీఎస్ నాయకులు నాగన్న, నల్లప్ప, ఆదెప్ప, మనోహర్, నారాయణ, నారాయణస్వామి పాల్గొన్నారు.

మామిడి చెట్ల నరికివేత

గార్లదిన్నె: మండలంలోని జంబులదిన్నెలో గురువారం 70 మామిడి చెట్లు నరికివేసినట్లు ఎస్ఐ గౌస్ మహమ్మద్ తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ జంబులదిన్నెలోని రైతు పద్మావతి పొలం వ్యవహారం కోర్టులో పెండింగ్ ఉందన్నారు. ఈ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు పొలంలో ఉన్న మామిడి చెట్లు నరికివేసినట్లు రైతు విజయభాస్కర్‌రెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

క్లుప్తంగా

విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకెళ్లాలి


మాట్లాడుతున్న రమేష్‌రెడ్డి

తాడిపత్రి రూరల్: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఇతరులకు మార్గదర్శకంగా నిలవాలని టెక్ విద్యాసంస్థల చైర్మన్ రమేష్‌రెడ్డి సూచించారు. మండలంలోని తాడిపత్రి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ అవసరమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి, డీఓఏ నటరాజ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మస్తాన్‌వలి స్వామికి చాదర్ సమర్పణ


చాదర్ తీసుకెళ్తున్న అంజుమన్ కమిటీ సభ్యులు

గుంతకల్లుటౌన్: మహిమాన్వితుడు హజరత్ మస్తాన్‌వలి స్వామికి అంజుమన్ కమిటీ తరపున చాదర్‌ను సమర్పించారు. గురువారం భక్తిశ్రద్ధలతో చాదర్‌ను ఊరేగించిన అనంతరం దర్గాకు చేరుకుని స్వామికి సమర్పించి విశ్వశాంతి కోసం ప్రార్థనలు నిర్వహించారు. అంజుమన్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ జాఫర్ సాబ్, గౌరవ అధ్యక్షుడు రహిమాన్ సాబ్, సభ్యులు వలిబాషా, హోన్నూర్‌వలి, గుజురిరఫీ, ఎంఎం. రహిమాన్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

జకాత్ సొసైటీ సేవలు ప్రశంసనీయం


విద్యార్థికి చెక్కును అందజేస్తున్న జకాత్ సొసైటీ అధ్యక్షుడు హాజీ హమీద్‌సాబ్

గుంతకల్లుటౌన్: పేద ముస్లింల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న అల్ అమీన్ జకాత్ సొసైటీ సేవలు ప్రశంసనీయమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సాలాబాయి అన్నారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏటా మాదిరిగానే అల్ అమీన్ జకాత్ సొసైటీ ఆధ్వర్యంలో కళాశాలలో చదువుతున్న 62 మంది పేద ముస్లిం విద్యార్థులకు రూ.75 వేల స్కాలర్‌షిప్‌లను అందజేశారు. అనంతరం జకాత్ సొసైటీ అధ్యక్షుడు హాజీ హమీద్ సాబ్‌ను కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు హమీద్‌సాబ్, నజీర్ గౌరవాధ్యక్షుడు దాదాఖాన్, ఉపాధ్యక్షుడు మహబూబ్‌బాషా, జాయింట్ సెక్రటరీ అక్తర్‌బాషా, కోశాధికారి నూర్‌బాషా, లాయర్ యూనస్, సభ్యులు వలి, షంషుద్దీన్, గౌపియా, మాలిక్ సాబ్, సీఎం ఫిరోజ్ పాల్గొన్నారు.


బ్యూటీషియన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని చెర్లోపల్లిలో గురువారం జన శిక్షా సంస్థాన్, ఐసీడీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో సీడీపీఓ ఢిల్లీశ్వరి బ్యూటీషియన్ శిక్షణ కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యూటీషియన్ శిక్షణకు సంబంధించిన వివరాలను సీడీపీఓ వివరించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగేశ్వరి, జన శిక్షణ సంస్థాన్ కో-ఆర్డినేటర్ రషీద్, టీడీపీ నేత నారాయణ పాల్గొన్నారు.

నేటి నుంచి బ్యూటీషియన్ కోర్సు శిక్షణ

పామిడి: పట్టణంలోని గుత్తి బీసీసీరోడ్డులోని అంబేడ్కర్ భవన్‌లో గుత్తి ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బ్యూటీషియన్ కోర్సు శిక్షణా కార్యక్రమం శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రారంభించనున్నట్లు సూపర్‌వైజర్ రామలక్ష్మి గురువారం తెలిపారు. ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి, గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసరెడ్డి, గుత్తి సీడీపీఓ ఢిల్లీశ్వరి, జన శక్తి అధికారి రషీద్ ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

జీవనోపాధులపై శిక్షణ అవసరం


అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త సుధారాణి

బుక్కరాయసముద్రం: మహిళలకు ఏదో ఒక రంగంపై జీవనోపాధులపై శిక్షణ అవసరమని రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సుధారాణి పేర్కొన్నారు. గురువారం మండలంలోని రెడ్డిపల్లి కేవీకేలో చిరుధాన్యాల ఆహార పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ చిరు ధాన్యా ల ఆహార పదార్థాలు ఆరోగ్యానికి ఎంతో మేలు అన్నారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలకు చిరు ధాన్యాల ఆహార పదార్థాలు తయారు చేసే విధానంపై అవగాహన కల్పించారు. సీడీపీఓ ఉ మా శంకరమ్మ, సూపర్ వైజర్లు అన్నపూర్ణ, పెద్దక్క,రాధిక, రామాంజనమ్మ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

మూసేసిన దారులను ఓపెన్ చేయండి

గుంతకల్లు: పట్టణ ప్రజలు రైల్వే ప్రాంతాల్లో ప్రవేశించకుండా మూసివేసిన దారులను ఓపెన్ చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ఆమెతోపాటు అసిస్టెంట్ కమిషనర్ లావణ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ రామలింగప్ప తదితరులు డీఆర్ఎం విజయ్‌కుమార్‌ను కలిశారు. పట్టణంలోని బెంచ్‌కొట్టాల, పోర్టర్‌లైన్ తదితర ఏరియాల్లోని ప్రజలు రైల్వే ఏరియాల్లోకి ప్రవేశించకుండా గోడలను నిర్మించారు. అయితే ఆటోలు, ద్విచక్రవాహనాలు, పాదచారులు రాకపోకలు సాగించడానికి కొంతమేర దారులు ఏర్పాటు చేయడంతో ఈ మార్గాలు గుండా రాకపోకలు సాగించేవారు. అయితే ఇటీవల ఈ దారులను కూడా మూసివేశారు. దీంతో అటువైపు ఉన్న రైల్వేస్టేషన్, రైల్వే ఆస్పత్రి, పాఠశాలలు, ఆలయాలు తదితర వాటికి వెళ్లాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తోంది. వెంటనే అధికారులు స్పందించి మూసివేసిన దారులను ఓపెన్ చేసి రాకపోకల సమస్యలను పరిష్కారించాలని విజ్ఞప్తి చేశారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

గుత్తి రూరల్: మండలంలోని రజాపురం గ్రామ శివారులో ఉన్న పంట పొలాల్లో చంద్రశేఖర్ అనే యువకుడు గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పోలీసుల వివరాల మేరకు.. సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం ఉప్పలపాడుకు చెందిన చంద్రశేఖర్ రజాపురం గ్రామ శివారులోని పంట పొలాల్లో పురుగుల మందు తాగాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న అతడిని స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం చంద్రశేఖర్‌ను అనంతపురం తరలించారు. కాగా చంద్రశేఖర్ ఆత్మహత్యాయత్నానికి కారణాలు తెలియరాలేదు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బంగారు నగల అపహరణ

తాడిపత్రి అర్బన్: తాళం వేసిన ఇంట్లోకి చొరబడి విలువైన బంగారు నగలను అపహరించుకెళ్లిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన మేరకు... తాడిపత్రిలోని శ్రీనివాసపురంలో నివాసముంటున్న పుల్లమ్మ నాలుగు నెలల క్రితం ఇంటికి తాళం వేసి మిద్దెపైకి వెళ్లి ఒంటిరిగా నిద్రించింది. విషయాన్ని గుర్తించిన దుండగులు అర్ధరాత్రి సమయంలో ఇంట్లోకి చొరబడి 6 తులాల బంగారు నగలను అపహరించుకెళ్లారు. తెల్లవారిన తర్వాత చోరీ విషయాన్ని గుర్తించినా... అప్పటికే తన భర్త విజయ్‌కుమార్‌రెడ్డి ప్రమాదానికి గురైన విషయం తెలుసుకుని హడావుడిగా ఆస్పత్రికి చేరుకుంది. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు భర్తను హైదరాబాద్‌కి తీసుకెళ్లి అక్కడి ఆస్పత్రిలో అడ్మిట్ చేయించింది. నాలుగు నెలల అనంతరం గురువారం ఇంటికి చేరుకున్న ఆమె చోరీ విషయంపై ఫిర్యాదు చేయడంతో సీఐ సాయిప్రసాద్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

పొలాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి

యాడికి: పంట పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తాడిపత్రి ఉద్యాన శాఖాధికారి ఉమాదేవి సూచించారు. గురువారం మండలంలోని రాయలచెరువు గ్రామంలో రైతులు ఆనంద స్వరూప్, విశ్వనాథ్ సాగు చేసిన టమాటను పరిశీలించారు. అధిక వర్షాల వల్ల టమాటాకు వేరుకుళ్లు, బ్యాక్టీరియా తెగుళ్లు, ఫంగల్ తెగుళ్లు వచ్చిందన్నారు. వేరువ్యవస్థ కుళ్లకుండా పొటాషియం నైట్రేట్ 5 గ్రాములు ఒక లీటరు నీటికి లేదా 10 గ్రాములు యూరియాను లీటర్ నీటిలో పిచికారీ చేయాలన్నారు. వేర్లు అధికంగా కుళ్లి ఉంటే పై వాటితో పాటు 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ ద్రావణాన్ని మొదళ్ల వద్ద పిచికారీ చేయాలన్నారు.